నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొండాపూర్ నాయకులు



తూప్రాన్ పట్టణంలో జిగేల్‌మంటున్న బట్టర్‌ఫ్లై లైట్లు

2

# తూప్రాన్..అదిరెన్

- ప్రగతి పథంలో తూప్రాన్ బల్దియా
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధికి బాటలు
- రూ.180 కోట్లతో పట్టణాభివృద్ధి
- రూ.120 కోట్లతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి
- రూ.5 కోట్లతో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం
- రూ.9 కోట్లతో 50 పడకల సీహెచ్‌సీ ఏర్పాటు
- రూ.50 కోట్లతో పలు పనుల ప్రతిపాదనలు
- జిగేల్ మంటున్న బట్టర్ ఫ్లైలైట్లు
- వే సైడ్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి

సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్‌కు మహర్దశ పట్టింది. కోట్లాది రూపాయలతో పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా అభివృద్ధి చేయడంతో ప్రజలకు అన్ని మౌలిక వసతులు సమకూరాయి. తూప్రాన్ మండలంలో గ్రామాలు ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటి వరకు సుమారు రూ.120 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. మరో రూ.50 కోట్లతో పనులు కొనసాగుతున్నాయి. తూప్రాన్ మున్సిపాలిటీలో రూ.180 కోట్లతో పనులు జరుగుతుండగా, రూ.9 కోట్లతో 50 పడకల దవాఖాన నిర్మించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అత్యాధునిక హంగులతో వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, టోల్ ప్లాజా వద్ద వ్యవసాయ మార్కెట్ యార్డు, కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. రూ.25.20 కోట్లతో తూప్రాన్‌లో 500 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించి లబ్ధిదారులకు అందజేశారు. పట్టణాభివృద్ధికి మంత్రి హరీశ్‌రావు మరో రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు.

-రామాయంపేట్/తూప్రాన్, అక్టోబర్ 12

తూప్రాన్ పాత మున్సిపల్ కార్యాలయం




నాడు




నేడు

అన్ని హంగులతో కొత్తగా రూపుదిద్దుకున్న తూప్రాన్ పురపాలిక భవనం

# అందరివాడు 'చింతా'..

- సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అన్ని వర్గాల మద్దతు
- వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పకడ్బందీ కార్యాచరణ
- పార్టీ కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో జోరుగా ప్రచారం
- ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు వాడవాడలా పర్యటనలు
- మేధావులు, విద్యావంతులు, ఉపాధ్యాయ సంఘాలతో భేటీ
- గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ నిత్యం ప్రజల్లోనే
- ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానంటూ భరోసా
- పార్టీ బలోపేతంపై శ్రేణులకు దిశానిర్దేశం
- 'చింతా' ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి పెరిగిన వలసలు
- కరోనా సమయంలో పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో ముందుకు

3

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. గత ఎన్నికల్లో ఓడినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిస్తున్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గెలుపుపై వ్యూహరచనలు చేస్తుండడంతో పాటు మేధావులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను కలుస్తూ మద్దతు కూడగడుతున్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాలూ అండగా నిలుస్తామని హామీ ఇస్తున్నాయి. ఇటీవల సంగారెడ్డిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన రేషన్ డీలర్లు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సీఎం కేసీఆర్ పాలనను ఆకర్షితులవుతున్న వందలాది మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు చింతా సమక్షంలో గులాబీ కండువాకప్పకుంటుండగా, బీఆర్ఎస్ శ్రేణులు నూతనోత్సాహంతో ఎలక్షన్ ఫైట్‌కు సిద్ధమవుతున్నారు.

-సంగారెడ్డి (నమస్తే తెలంగాణ), అక్టోబర్ 12

# నిబంధనలు పాటించాల్సిందే

- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్




8

సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్

# ఖర్చు వివరాలు నమోదు చేయాలి



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి రాజర్షి షా

- సభలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- బ్యాంకు లావాదేవీలపై నిఘా ఉంటుంది
- నగదుపై సరైన ఆధారాలు లేకుంటే సీజ్..
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

8